వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 10 ఫిబ్రవరి 2023

## ఏపీ టూరిస్ట్ పోలీసు కేంద్రం తనిఖీ

- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



కడప క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఒంటిమిట్టలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఏపీ టూరిస్ట్ పోలీసు కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ కడప డీఎస్పీ బి.వెంకట శివా రెడ్డికి పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ వెంట ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, ఎస్సై మధుసూదన్, సిద్దవటం ఎస్సై తులసీ నాగాప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కక్షిదారులకు రాజీ మార్గమే రాజమార్గం...!

లోక్ అదాలత్ ర్యాలీలో అవగాహన కల్పిస్తున్న సీఐ



పీలేరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: కక్షిదారులకు రాజీ మార్గమే రాజమార్గమని సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు ఈ నెల 11వ తేదీ జాతీయ మెగా లోక్అదాలత్ నిర్వహించనున్నట్లు పీలేరు అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని పోలీసు స్టేషన్ నుంచి పాత బస్టాండ్ మీదుగా నెహ్రూబజార్ వరకు మండల న్యాయసేవా సంస్థ సిబ్బంది, పోలీసులు, ప్రజా సంఘాలు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మండల సేవా అధి కార సంస్థ వారి ఆధ్వర్యంలో కక్షిదారులుకు లోక్ అదాలత్ కార్యక్రమం తరఫున సమస్యలు పరి ష్కరించు కోవడానికి, న్యాయం పొందడానికి కక్షిదారులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. కార క్రమంలో ఎస్సై నరసింహుడు, హెచ్‌సీ విజయ్, ధరణి, ఆటో యూనియన్ లీడర బోదేషా మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# కనకవర్షం కురిపిస్తున్న కన్యకచెరువు

### ఇష్టారాజ్యంగా కబ్జా చేస్తున్న ఆక్రమణదారులు - నాడు 1400 ఎకరాలు... నేడు 450 ఎకరాలు

### నేతల అండదండలతో తరుగుతున్న చెరువు - కట్టడి చేయలేక చేతులెత్తేసిన రెవెన్యూ, జలవనరుల అధికారులు

అమ్మలుగన్న అమ్మ ఆ కన్యకపరమేశ్వరమ్మ. ఆమె నామకరణంతో ఉన్న కన్యకచెరువు 2 గ్రామాలకు చెందిన పొలాలకు పుష్కలంగా నీరు అందించేది. ఎటుచూసినా పచ్చని పైర్లతో ఉన్న భూములు నేడు బీళ్లుగా మారాయి. చెయ్యేరునది నుంచి 3 కాలువల ద్వారా చెరువుకు నీరు చేరేది. ఆ నీటితో నిండుగర్భంలా కళకళలాడుతున్న కన్యకచెరువు నేడు ఆక్రమణలకు గురై ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని పెద్దచెరువు నేడు కుంటగా మారింది. కాలువలను ఆక్రమించి చివరకు కట్టను కూడ ఆక్రమించారు. అడ్డుకొనేవారు లేకపోవడంతో రాజకీయ అండదండలతో కబ్జాకు గురైన కన్యకచెరువుపై వార్త ప్రత్యేక కథనం.



కన్యకచెరువు ముఖచిత్రం, కంచెలు వేసి కబ్జాకు గురైన చెరువు, చెరువు మాయమై గుంతలు ఉన్న దృశ్యం

నందలూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: యేడాది పాటు పొలాలకు నీరు అందించే కన్యకచెరువు నేడు కబ్జాకు నిలయంగా మారింది. నీటితో పచ్చని పైర్లతో కళకళలాడే భూములు నేడు బీడుగా మారిపోయాయి. నాడు రైతులు పంటలు పండించి రాశులుగా పోసేవారు. నేడు చెరువును కబ్జా చేసి కబ్జా స్థలాల్లో కనకవర్షం కురిపిస్తున్నారు కబ్జాదారులు. నందలూరు మండల కేంద్రంలోని కన్యకచెరువు సుమారు 1400 ఎకరాల పైబడి ఉండేది. సర్వేనంబరు 586లో 270.30 ఎకరాలకు నందలూరు పంచాయతిలో అలాగే నాగిరెడ్డిపల్లె రెవెన్యూ గ్రామంలో సర్వేనంబరు 216/1లో 575 ఎకరాలు, 246 సర్వే నంబరులో 117.2 ఎకరాలు, 247 సర్వేనంబరులో 7.29 ఎకరాలతో పాటు మరో 200 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్న చెరువు నేడు 400 ఎకరాలకు కుదించబడింది. చెరువు ఆక్రమించి పొలాలుగా తయారు చేసి పైర్లు పెట్టుకొని దర్జాగా సొంతజాగీరు మాదిరిగా కంచెలు ఏర్పాటు చేశారు. అడ్డు తగిలితే అంతు చూస్తామని బెదిరిస్తున్నారు. మండల కేంద్రంలో కన్యకచెరువు కబ్జాదారులకు కనకవర్షం కురిపిస్తుంది. నాడు చెరువు నేడు కుంటగా మారిపోయింది. సుమారు 200 ఎకరాలు పైబడి కబ్జాకు గురై ఉందని గ్రామ ప్రజలు తెలిపారు. చెరువు మొత్తం కబ్జా అవుతున్నా అటు రెవెన్యూ ఇటు జలవనరులశాఖతో పాటు పంచాయతి అధికారులకు ఎటువంటి చలనం లేదంటే వారికి భారీగా ముడుపులు అందుతున్నట్లు సమాచారం. చెరువు ఆనుకొని ఉన్న చెరువు కట్టను కూడ రాజకీయ నాయకుల అండదండలతో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. సాక్షాత్తు కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమ కట్టడాలు తొలగించినా భయపడని కబ్జాదారులు యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. కబ్జాదారులకు స్థానిక నేతల అండదండలు పుష్కలంగా ఉన్నాయని సమాచారం. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి కన్యకచెరువును కాపాడాలని రైతులు, ప్రజలు కోరుకుంటున్నారు. అధికారులు ఎంతవరకు ఈ ఆక్రమణదారుల నుంచి చెరువును కాపాడుతారో వేచి చూడాల్సిందే. దీనిపై తహశిల్దారు ఉదయ్‌శంకర్‌రాజును వివరణ కోరగా చెరువును డ్రోన్ ద్వారా సర్వే చేయించామని, పూర్తి వివరాలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, వారి ఆదేశాలు వచ్చిన వెంటనే కబ్జాకు గురైన చెరువును కాపాడుతామని తెలిపారు.

## రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

### సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్



రాయచోటి, ఫిబ్రవరి09 ప్రభాతవార్త: రిసర్వే కార్యక్రమాన్ని పక్కాగా పకడ్బందీగా చేపట్టాలని సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్‌లు జేసిలకు సూచించారు. గురువారం విజ యవాడలోని తన కార్యాలయం నుంచి సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం కార్యచరణ, అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్‌ల, జేసిలతో సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సర్వే టీం గ్రౌండ్‌ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ ప్రభ్వుం నియమ నిబందనలు ప్రకారం పూర్తి చేయాలన్నారు. భూవాదాలను పరిష్కరించడం అన్నది సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యాల్లో ఒకటని ఆ దిశగా సమగ్ర సర్వేని నిర్దేశించుకున్న సమయంలోగా పూర్తి చేయడానికి సంబందిత అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేలో ముఖ్యంగా జాయింట్ ఖాతా, డిస్ప్యూట్స్, ఆక్రమణలు, పొజిషన్ మార్పులలో ఇబ్బందులు, తదితర సమస్యలు ఉంటాయని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించుకోవాలన్నారు. తహశీల్దార్‌లు, ఆర్డీవోలు రీసర్వే జరుగుతున్న గ్రామాన్ని తప్పకుండా సందర్శించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే గ్రామాలలో రైతులందరికి నోటీసులు జారీ చేసి సర్వే పూర్తయిన తర్వాత తప్పకుండా రైతులతో సంతకాలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సర్వే సిబ్బంది తహశీల్దార్‌లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని నిర్దేశించిన కాల పరిమితిలోగా సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. వివాదాలు లేని భూరికార్డుల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. రీ సర్వే వల్ల ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. సర్వే పనులను అధికారులు బాద్యతాయుతంగా తీసుకుని నిర్దేశించిన గడువు లోగా రీ

## ఎన్నికలలోని హామీలను నెరవేర్చడంలో ఆదర్శంగా సిఎం జగన్

### -ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



సంబేపల్లి.ఫిబ్రవరి09 ప్రభాతవార్త: సంక్షేమ పథకాలతోనే పేదల అబివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లి పమండలం సోమవరం గ్రామంలో రెండవ రోజు గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి గడపకు శ్రీకాంత్‌రెడ్డి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలపై ఆరా తీస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అందకపోతే అధికారుల ద్వారా పరిష్కార మార్గాన్ని చూపిస్తున్నారు. సమస్యల పరిష్కారానికే గడప గడప కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశబెట్టిందన్నారు. ఎన్నికలలోనూ, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దేశంలోనే ఆదర్శంగా సిఎం జగన్ నిలుస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు లబ్ది అందడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పాల రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి పాలవెల్లువతో రైతులకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్‌రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీలక్ష్మీ, సర్పంచ్‌లు సంఘం జిల్లా అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటసి గొర్ల ఉపేంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, వైస్‌ఎంపిపి పొత్తూరి రవీంద్రనాయుడు, సర్పంచ్ గుది అనసూయమ్మ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవడం కోసమే పాదయాత్ర

### ఎమ్మెల్యే మేడా వెంకటమల్లి కార్జునరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఒంటిమిట్ట, పిబ్రవరి9 ప్రభాతవార్త: ప్రజల బాగోగుల కోసం వారి కష్ట సుఖాలను తెలుసుకోవడం కోరకు ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి తెలిపారు. గురువారం స్దానిక హరితా హోటల్‌లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో గృహ సారదులకు శిక్షణా కార్యక్రమం ఒంటిమిట్ట ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి ఆద్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లి కార్జునరెడ్డి, జెడ్‌పి చైర్మన్ ఆకేపాటి ఆమర్‌నాథ్‌రెడ్డి లు విచ్చేశారు. ఈసందర్బంగా రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి పాదయాత్ర ఆవ్వ తాతల కోసం పిల్లలు ఆక్కా చెల్లెమ్మల కోసం నవరత్నాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. ఆలాగే ఒక్కోక్క గృహ సారదికి 21 ఇల్లులు మాత్రమే వారి పరిదికి చేర్చాబడ్డాయని కాబట్టి మన ప్రభుత్వంలో చేస్తున్నసంక్షేమ పదకాలను కార్యక్రమాలను ప్రజల్లో ఆవగాహన కలిగేలా పార్టీ కోసం పని చేయాలని సూచించారు. గృహ సారదులు కిట్టును కోత్తగా నియమితులైన మండల సచివాలయ కన్వీనర్‌ఇన్‌చార్జి రఘురాం రెడ్డికి ఆందజేశారు. ఆనంతరం జెడ్‌పి చైర్మన్ ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్‌లు ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి,సిద్దవటం మార్కెట్ కమిటి చైర్మన్ ముమ్మడి శ్రీధర్‌రెడ్డి,మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు నాయకులు కార్యకర్తలు తదితులుపాల్గోన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలి

### ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన కేంద్ర ఎన్నికల కమిషన్

### ఎన్నికల కోడ్ నిబందలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ విజయ్ రామరాజు



కడప, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్ నుండి కేంద్ర ఎన్నికల కమీషన్ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై జేసీ సాయి కాంత్ వర్మ, , డిఆర్వో గంగాధర్ గౌడ్ ,జిల్లా అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులతో కలిసి కలెక్టర్ విజయ్ రామరాజు వీసీ ద్వారా ఆర్డీఓ, తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో జిల్లాలో జరిగిన ఎన్నికల విజయవంతానికి ఏ విధంగా కృషి చేశారో అదే స్ఫూర్తితో ప్రస్తుతం జరిగే.. ఎన్నికలను కూడా పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. నిర్దేశించిన తేదీల్లో ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల విధులకు నియమించిన అధికారులందరూ తప్పకుండా శిక్షణకు హాజరుకావాలన్నారు. లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ సిబ్బందిని వారి సొంత మండలంలో కానీ, వారు విధులు నిర్వహించే మండలానికి కానీ.. ఎన్నికల విధులు కేటాయించకూడదన్నారు. పోలింగ్ స్టేషన్లలో అవసరమైన అన్ని వసతులతో పాటు.. భద్రతగా ఏర్పాట్లను కూడా సంసిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూము, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కౌంటర్లు, నార్మల్ సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు, తదితర ప్రాంతాలవద్ద నియమ నిబంధనల మేరకు బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక సూచనల మేరకు.. కోవిడ్ -19 ప్రోటోకాల్ ను పాటించాలన్నారు. ఎన్నికల మోడల్ కోడ్ నియమావళిని తూచా తప్పక అందరూ పాటించాలన్నారు ప్రతి పోలింగ్ కేంద్రానికి వీడియోగ్రాఫర్, సూక్ష్మ పరిశీలకులను నియమించాలన్నారు. ర్యాండమైజేషన్. పద్ధతి ద్వారా పోలింగ్ సిబ్బందికి ఎన్నికల విధులను కేటాయించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జరగబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు నోడల్ అధికారులందరికి కేటాయించిన విధులను తప్పక పాటించాలన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో డూప్లికేషన్, అర్హత లేని వారుంటే వెంటనే తొలగించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలను తొలగించాలని, రాజకీయ నేతల విగ్రహాలను కప్పి ఉంచాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నేటి నుండి అమలులో ఉంటుందని ప్రభుత్వ అధికారులందరూ ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడీ యదుభూషన్ రెడ్డి, డిఆర్డీఏ పీడీ ఆనంద్ నాయక్, డిటిసి మీరా ప్రసాద్, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, సిపిఓ వెంకటరావు, ఎన్ఐసి డిఐఓ విజయకుమార్, డిసిఓ సుభాషిణి, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి,సర్వ శిక్ష అభియాన్ పిఓఎస్ఎస్ ప్రభాకర్ రెడ్డి,మెప్మా పిడి రామ్మోహన్ రెడ్డి, నోడల్ అధికారులు, పోలీస్ అధికారులు, కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల సూపర్ ఇంటెండెంట్లు, డివిజన్ కేంద్రాల నుండి ఆర్డీవోలు, తహశీల్దార్లు తదితరులు హాజరయ్యారు.

## టిడిపి హయాంలో మైనార్టీలకు స్వర్ణయుగం

### మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి, ఫిబ్రవరి09 ప్రభాతవార్త: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ముస్లీం మైనార్టీలకు అన్ని పథకాలు అమలు చేయడం స్వర్ణయుగంగా కొనసాగిందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణం 14,15 వార్డులలో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో ముస్లీం మైనార్టీల శాతం అధికంగా ఉందని గత ప్రభుత్వం చేపట్టిన పథకాలన్నీ వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం ముస్లీం మైనార్టీల పట్ల తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దయిన పథకాలన్నింటిని పునరుద్దరిస్తామని రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వైసిపి ప్రభుత్వం బడానాయకులు గ్రామాల్లో పట్టణాల్లో పేద ప్రజలను బెదిరిస్తూ వారి ఆస్తులు అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించడం దానివల్ల ధరల రేట్లు ఏ స్థాయిలో పెరిగాయి వివరిందం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తా

### పుట్టా సుధాకర్ యాదవ్




గ్రామాలలో ఇదేం కర్మ మన రాష్టానికి కార్యక్రమంలో తెదేపా ఇన్‌ఛార్జ్ సుధాకర్ యాదవ్.

బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త : బ్రహ్మంగారి మఠం మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానని టీటీడి మాజీ ఛైర్మెన్, మైదుకూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రేకలకుంట పంచాయతీ కొత్తపల్లె, అగ్రహారం, వాంపల్లె చెరువు, రామాపురం గ్రామాలలో ఇదేం కర్మ మన రాష్టానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజల సమస్యలను తెలుసుకొని వారితో ప్రభుత్వ పనితీరుపై పార్టీ ఫోన్ నెంబర్ 9261292612కు తెలియజేశారు. అనంతరం పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నాడు తెదేపా ప్రభుత్వంలో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేశామని, రాబోయే ఎన్నికలలో మీ అందరి మద్దతు మాకు తెలియజేయాలని, మీ దీవెనలతో మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానన్నారు. రానున్నది తెదేపా ప్రభుత్వమే అని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం తెదేపా అధినేత చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. అంతకు ముందు పుట్టా సుధాకర్ యాదవ్‌ను అభిమానులు శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి సుబ్బారావు, తెదేపా నాయకులు శ్రీను, యూనిట్ ఇన్‌ఛార్జ్ వెంకటేష్ నాయుడు, ఓబయ్య నాయుడు, పెరుగు బ్రదర్స్‌తో సహా తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు సమాహారం చేనేత వస్త్రాలు

### చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్



కడప, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలకు దర్పణం పట్టే.. చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచి చేనేత కార్మికుల కళను, వారి ఆర్థిక ప్రగతిని ప్రోత్సహించాలని కలెక్టర్ విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర చేనేత, జౌళి సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నగరంలోని నేఖ్ నామ్ ఖాన్ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన "డిస్ట్రిక్ట్ హ్యాండ్ లూమ్ ఎక్స్ పో" చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలను కలెక్టర్ విజయ్ రామరాజు ఎపి పద్మశాలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్ పర్సన్ జింక విజయలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా మగ్గం వృత్తిని, సంప్రదాయ కళనే నమ్ముకుని జీవించే చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నోవిధాలుగా బాసటగా నిలిచిందన్నారు. హాండ్ లూమ్ మరియు హ్యాండి క్రాఫ్ట్ (జౌళి, హస్తకళలు) ఉత్పత్తిదారులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రయోజనాలను చేకూర్చే ఈ-మార్కెటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా నాణ్యతతో కూడిన ఉత్పత్తి, మార్కెటింగ్, పేమెంట్ బ్రిడ్జి అనే మూడు ప్లాట్ ఫాముల ద్వారా నిర్వహించడం జరుగుతోం దన్నారు. ఈ వస్త్ర ప్రదర్శన, విక్రయ శాలల్లో పలు ప్రాంతాలకు చెందిన మొత్తం 30 చేనేత సంఘాలు.. పాల్గొన్నాయన్నారు. మంగళగిరి, వెంకటగిరి జరీ, చీరాల, మచిలీపట్నం, కడప, ఉప్పాడ, ధర్మవరం, పోచంపల్లి, సిద్దిపేట కాటన్, పెద్దాపురం, కుప్పడం, శ్రీకాకుళం ఖాదీ మొదలైన ప్రాంతాల్లో తయారు చేసిన వస్త్రము ఒకే వేదికలో అమ్మడం జరుగుతోందన్నారు. ఇలాంటి ప్రదర్శనలు ద్వారా.. చేనేత కార్మికులు పలుకళా రీతుల్లో కష్టపడి తయారు చేసిన ఉత్పత్తులను.. ఉత్పత్తి ధరలకే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోందన్నారు. కడప నగర నడిబొడ్డున అధునాతన వసతులతో అందరినీ ఆకట్టుకునేలా.. వారం రోజుల పాటు సంప్రదాయ చేనేత వస్త్ర అమ్మకాలు నిర్వహించడం జిల్లా ప్రజల అదృష్టం అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చేనేత వస్త్రాల కొనుగోలుతో నేతన్నల కళా నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి, బి.చంద్ర మౌళి, హ్యాండ్ లూమ్స్ శాఖ రీజనల్ డైరెక్టర్ రాజారావు, ఏడీ భీమయ్య, డిసిసిబి సీఈఓ ఆప్కో డిఎం ప్రసాద్, జిల్లా చేనేత సహకార సంఘాల సభ్యులు, ఉత్పత్తిదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

### -పాత్రికేయులు సమావేశంలో వెల్లడించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గిరీషా పిఎస్



రాయచోటి.ఫిబ్రవరి09 ప్రభాతవార్త: పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పట్టభద్రుల, ఉపాధ్యాయల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియపై కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల కమీషన్ గురువారం విడుదల చేసిందని కలెక్టర చెప్పారు. నోటిఫికేషన్ ఫిబ్రవరి 16న విడుదల, ఫిబ్రవరి 23వ తేదీ వరకు నామినేషన్‌ల స్వీకరిస్తామని చెప్పారు. ఫిబ్రవరి 24న పరిశీలన ఉంటుందని, నామినేషన్‌ల ఉపసంహరణకు ఫిబ్రవరి 27వ తేదీ ఆఖరన్నారు. మార్చి 13న పోలింగ్ (ఉదయం 8 గంటల నుంచి 4 గంటల వరకు ), మార్చి 16న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియను మార్చి 21లోగా పూర్తి చేస్తామన్నారు. (కడప-అనంతపురం-కర్నూలు) పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్లు అన్నమయ్య జిల్లాలో 22542, (కడప- అనంతపురం-కర్నూలు) టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లు అన్నమయ్య జిల్లాలో 2031 మంది ఓటర్లు కలరన్నారు. అలాగే (ప్రకాశం-నెల్లూరు- చిత్తూరు) పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్లు అన్నమయ్య జిల్లాలో 23776, (ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు) టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లు అన్నమయ్య జిల్లాలో 1534 మంది ఓటర్లు కలరన్నారు. ఇలా మొత్తం అన్నమయ్య జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్లు 46,318 మంది, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 3,565 మంది కలరన్నారు. ప్రతి మండలంలో ఎంసిపి టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్‌ను నియమిస్తున్నామన్నారు. ఈ ఎన్నికలకు సంబందించి మ్యాన్ పవర్ ఐడెంటిఫై చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి మండలానికి ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రం, ఎక్కువ మంది ఓటర్లు ఉంటే అక్కడ రెండు పోలింగ్ కేంద్రాలు ఉంటయన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి జిల్లాలో పోలింగ్ కేంద్రాలు 44, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి జిల్లాలో 32 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## అప్పర్ భద్ర నిర్మాణం ఆపాలి

– రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:




అప్పర్ భద్ర నిర్మాణం తక్షణమే ఆపాలని, రాయలసీమకు నీల్లు, నిధులు కేటాయింపులు చేయాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు. మంగళవారం రోజు ఆర్‌సీపీ రాష్ట్ర కార్యాయలంలో ఆయన అధ్యక్షతన అప్పర్ భద్ర నిర్మాణం నేపథ్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నజీర్ అహ్మద్, ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, లోక్ సత్తా జిల్లా అధ్యక్షులు కృష్ణ, జనతాదల్ ఎస్.రాష్ట్ర అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది అలీఖాన్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పర్ భద్ర నిర్మాణం ఆపాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అప్పర్ భద్ర నిర్మాణం వల్ల రాయలసీమ ఎడారిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న కాలంలో అన్ని పక్షాల్ని కలుపుకొని విస్తృత స్థాయిలో ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మగ్బుల్ బాషా, మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, లక్ష్మీదేవి, తస్లీం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మునిరెడ్డి, రాయలసీమ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిద్దిరామయ్య, నాయకులు అజయ్, గంగన్న, ఖాసీం, చాపల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావును పరామర్శించిన రమేష్‌రెడ్డి

గాలివీడు.ఫిబ్రవరి09 ప్రభాతవార్త



మండలంలోని బోరెడ్డిగారిపల్లి పంచాయతీకి చెందిన సీనియర్ పాత్రికేయులు నాగేశ్వరరావ్ అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి లోని ఓ ప్రవేట్ హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్నారు. ఈ సందర్భంగా గురువారం రాయచోటి నియోజకర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పాత్రికేయులు నాగేశ్వరరావును పరామర్శించి సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. త్వరలోనే పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆరోగ్యం తో కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే వెంట సర్పంచ్ పార్దసారధిరెడ్డి, గాలివీడు మాజీ సర్పంచ్ మహమ్మద్‌రియాజ్, టిడిపి నాయకులు రామాంజులురెడ్డి, వీరరాఘవులు పాల్గొన్నారు.

## గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



గర్భవతులైన మహిళలు ప్రతి నెల తప్పక పరీక్షలు చేయించుకుంటూ పౌష్టిక ఆహారం తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ హనీ బాబా పేర్కొన్నారు గురువారం ప్రొద్దుటూరు మండలం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శాఖ అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను ప్రభుత్వ పథకాలను పొందాలని గర్భవతులు కాన్పుకు మూడు రోజులు ముందుగా నిర్ణయించుకున్న ఆసుపత్రుల్లో చేరాలని సూచించారు ప్రభుత్వ ఆసుపత్రుల యందు కాన్పు సురక్షితమని ఆరోగ్య సిబ్బంది సలహా సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు అప్పుడే తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భవతులకు సీమాంధ్ర సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీకృష్ణ ఆలయ యాదవ కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ భోజన వసతి కల్పించారు డాక్టర్ హనీఫ్ బాబా చల్లా రాజగోపాల్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ కృష్ణమ్మ, సూపర్వైజర్స్ వరప్రసాద్, చంద్రకళ, స్టాఫ్ నర్సులు విజయమ్మ, సరోజ, సిహెచ్‌ఓలు మెర్సీ, నీనా, శిరీష, ఫార్మసిస్టు శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ మధు, ఎల్ డి ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది శీను ప్రసన్న ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యమే జగన్ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతి గ్రామంలో సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ల ద్వారా నేరుగా సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు అందేలా ముఖ్యమంత్రి జగన్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడమే గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించడమేనని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు గురువారం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని వివేకానంద నగర్‌లో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలపై ఆరాతీస్తూ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను పాఠశాలలను పరిశీలించి పరిశుభ్రత విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ రాజా రామ్ రెడ్డి ఎంపిపి శేఖర్ యాదవ్ వైసిపి మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి ఎంపిటీసి సునీత సచివాలయ కన్వీనర్లు కుమార్ సుధాకర్, ఖమ్మం వెంకటేశ్వర్లు వార్డు మెంబర్లు స్వాతి లక్ష్మీనారాయణ రెడ్డి సుమలత అరుణకుమారి తాటి లక్ష్మీదేవి స్థానిక వైసిపి నాయకులు జంగమయ్య శీను బాలయ్య శేఖర్ కుమార్ మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అందక అవస్థలు

మైదుకూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో గత ఆరు నెలలుగా రేషన్ బియ్యం అందకపోవడం వలన కాలనీ వాసులు ఇబ్బందులు పడు తున్నారు. ఈ విషయం పలుసార్లు ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేక పోయిందని, గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా సమస్య పట్టించుకోలేదన్నారు. గురువారం మైదుకూరు ఎమ్మార్వో ఆఫీసులో డిప్యూటీ ఎమ్మార్వోకు మరొకసారి అర్జీ సమర్పించి మా సమస్య తీర్చమని కోరమని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శివకుమార్,మండల కార్యదర్శి షరీఫ్, సీఐటీయూ మండల కార్యదర్శి సుబ్బరాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాహుల్, మండల నాయకులు మదూం, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని వినతి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



పట్టణంలోని జామియా మసీదు వద్ద ఉన్న ముస్లిం స్మశాన వాటికను ఇతర సదుపాయాలను మున్సిపల్ నిధుల ద్వారా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ పీవీ రమణయ్యకు మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ కాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు షేక్ మునీర్ మహమ్మద్ గౌస్ లు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా కమిషనర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. వర్షాకాలం వస్తే స్మశాన వాటిక ఆవరణ అంతా నీటితో నిండిపోతుందని దీనివల్ల ముస్లిం సమాజం ఇబ్బందులు ఎదుర్కొంటుందని తెలిపారు. అందులో నూతనంగా సిసి రోడ్లు లైటింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన కమిషనర్ స్మశాన వాటికను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఇద్రిస్ చాంద్ భాషా అబ్దుల్‌రసూల్ లిబర్టీ గైబుసా ఖదీర్ ఖాజా ఉస్మాన్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో ప్రతి రైలు ఆపాలి

### ఎంపి మిథున్‌రెడ్డి నిర్లక్ష్యంతోనే ఈ దుస్థితి

### సిఐటియు జిల్లా కార్యదర్శి సి.రవికుమార్

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి సి.రవికుమార్

పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో ఈ మార్గం గుండా వెళ్లే ప్రతి రైలును నిలపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి చిట్వేలి రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం అన్న విషయాన్ని రైల్వేబోర్డు మరచిపోయినట్లు కనిపిస్తుందన్నారు. ఎందుకంటే దశాబ్దాలుగా ఇక్కడ నిలిచే రైళ్లను కరోనా సమయంలో నిలిపివేసి ఆ తర్వాత కొనసాగించకపోవడం దారుణమన్నారు. ప్యాసింజర్‌ళ్లు, ఎక్స్‌ప్రెస్ రైళ్లకే రాజంపేట పరిమితమైందన్నారు. ఎంపి మిథున్‌రెడ్డి కేంద్ర రైల్వేమంత్రికి రాజంపేటలో గతంలో నిలిపే రైళ్లను తిరిగి కొనసాగించాలని వినతిపత్రం ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదన్నారు. ఎంపిగా రైళ్లను స్టాపింగ్ చేయించలేకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం అన్న మాట ఎంపి మరచిపోయినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఎంపికి రాజంపేట అంటే చులకనగా ఉన్నట్లు కనిపిస్తోందన్నారు. మెడికల్ కాలేజి మదనపల్లెకు పోయినా దిక్కు లేదన్నారు. రాజంపేట నుంచి రాయచోటికి వివిధ శాఖల కార్యాలయాలు తరలిస్తున్నా చూస్తూ ఊరుకోవడం తప్ప ఎంపి, ఎమ్మెల్యేలు ఏమి చేశారన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల జిల్లా కేంద్రాలు కొత్తగా ఏర్పడినా అప్పటికే ఉన్న కార్యాలయాలను కొత్త జిల్లా కేంద్రాలకు మార్చని పరిస్థితులు ఉన్నాయని, రాజంపేటలో మాత్రం ఈ పరిస్థితి లేదన్నారు. ఇకనైనా ఎంపి నిర్లక్ష్యాన్ని విడనాడి రాజంపేట పట్ల శ్రద్ధ చూపాలని హితవు పలికారు.

## తిరుణాల ఏర్పాట్లను పూర్తి చేయాలి : తహశీల్దార్

చాపాడు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



శివరాత్రి ఉత్సవాలు జరిగేశివ క్షేత్రాలలోఅల్లాడుపల్లె శ్రీ వీరభద్రస్వామి దేవస్థానము ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, గురువారం దేవస్థానం ఆవరణము నందు జిల్లా సర్వోన్నతాధికారి , జమ్మలమడుగు ఆర్డిఓ ఆదేశాల మేరకు , అల్లాడుపల్లె సర్పంచ్ కిషోర్ కుమార్ రెడ్డి, ఆలయ చైర్మన్ .జి. టి .వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన, ఆలయ కార్యనిర్వాహణాధికార. కే. శ్రీనివాసులు ఆధ్వర్యంలో తిరుణాల ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చాపాడు తహసిల్దారు . జె ఎస్ సుభానిహాజరై మాట్లాడారు . తిరుణాల ఉత్సవాలలో భాగంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, త్రాగునీరు, క్యూలైన్, పారిశుద్ధ్యంతోపాటు, పది ముఖ్యమైన అంశాలతో కూడిన మౌలిక వసతుల భక్తులకు కల్పించాలని, తిరుణాల ఉత్సవాలను జయప్రదం చేయాలని వివిధ మండల శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు. టి.లక్ష్మయ్య. కర్నాటి నారాయణరెడ్డి .ఈ ఓ పి ఆర్ డి. రాధాకృష్ణ వేణి . చాపాడు ఎస్ఐ. కెసి.రాజు . పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రయివేటు ఉపాధ్యాయులు, అధ్యాపకుల జీవితాల్లో వెలుగు నింపాలి

మైదుకూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మైదుకూరులోని మేధా డిగ్రీ కళాశాల తో పాటు వివిధ ప్రైవేటు పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమ సమస్యలు పరిష్కరించాల్సిందిగా ఒంటేరుకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో ఉన్న అధ్యాపకుల జీవితాలు అతీ గతీ లేని విధంగా సాగుతున్నాయని, వారు అనునిత్యం వివిధ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పలువురు కొన్ని దశాబ్దాలుగా ప్రైవేటు విద్యాసంస్థల్లోనే పనిచేస్తూ తమ జీవితాలను వాటికి అంకితం చేసుకున్నారని ఆవేదన చెందారు. వారి సంక్షేమం కోసం బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రభుత్వం ఉచితంగా ఇళ్లను నిర్మించాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన ప్రైవేటు ఉపాధ్యాయులకు ప్రత్యేక పింఛను పథకాన్ని రూపొందించి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. బ్యాంకుల్లో వడ్డీ లేని రాయితీ రుణాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా సెలవులు ఇవ్వాలని, కార్యక్రమంలో ఆర్జెయూపి నాయకులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు గిరి, షరీఫ్, అధ్యాపకులు సుబ్బరాయుడు, శంకర్ పాల్గొన్నారు.

## సినీనటి కళ్యాణికి సన్మానం

మైదుకూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



కడప జిల్లా పర్యటనలో భాగంగా గురువారం మైదుకూరు లోని పార్వతీ నగర్ ను ప్రముఖ సినీనటి, హరికథకురాలు కళ్యాణి సందర్శించారు.అక్కడి కళాకారులను ఆప్యాయంగా పలకరిం చారు. ఈ సందర్భంగా యక్షగాన కళానిధి కొండపల్లి వీరభద్రయ్య భాగవతార్ ధర్మపత్ని సుగుణమ్మ వారి కోడళ్ళు మనుమరాలు సినీనటి కళ్యాణిని సత్క రించారు.

## 11న జాతీయ లోక్ అదాలత్

గాలివీడు.ఫిబ్రవరి09 ప్రభాతవార్త



జాతీయలోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని గాలివీడు ఎస్ఐ వెంకటశివకుమార్ తెలిపారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న కేసులను వాది ప్రతివాదులు ఈనెల 11న జరిగే లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్‌లో మండలవాసి హవా

రామాపురం.ఫిబ్రవరి09 ప్రభాతవార్త



మండలంలోని హసనాపురం పంచాయతీ వసంతవాండ్లపల్లికి చెందిన కొండా సురేంద్రరెడ్డి తల్లి కవితల కుమారుడు పుష్పక్ కుమార్‌రెడ్డి జెఈఈ మెయిన్స్‌లో 99.96 శాతం మార్కులు సాధిం చాడు. విద్యార్థి 6 నుంచి 10వ తరగతి వరకు గుడివాడలోని విశ్వభారతి పాఠశాలలో చదివాడు. హైదరాబాదు నారాయణలో ఇంటర్‌మీడియట్ పూర్తి చేశారు. విద్యార్థి జెఈఈ మెయిన్‌లో 99.96 శాతం మార్కులు సాధించినందుకు మండల, గ్రామ స్థాయి ప్రజలు విద్యార్థిని అభినందించారు.

## మోటర్లు వైర్లు చోరీ - పోలీస్‌లకు పిర్యాదు

రామాపురం.ఫిబ్రవరి09 ప్రభాతవార్త



మండలంలోని హసనాపురం పంచాయతీ చీకటివాండ్లపల్లికి చెందిన రైతులు చీకటి ఆంజనేయులు, చీకటి గంగన్న, గంగమ్మ, వెంకటరమణ, కె.బ్రహ్మయ్య, వెంకటేషులకు సంబందించి వ్యవసాయ బావుల బోర్లవద్ద ఏర్పాటు చేసిన మోటర్లు వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు బుద వారం రాత్రి చోరీ చేశారని గురు వారం రామాపురం పోలీస్‌లకు పిర్యాదు చేసినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. వివరాలలోకి వెళితే ఆంజనేయులు తనకు సంబందించి మూడు వ్యవసాయ బోర్ల వద్ద ఏర్పాటు చేసిన మోటర్లును పైకి తీసి అందులో 800 మీటర్లు కరెంటు వైర్‌ను కట్ చేశారని, వీటి ఖరీదు సుమారు 40వేల రూపాయల వరకు ఉంటుం దని అన్నారు. మరో కొంత మంది రైతులకు సంబందించిన వ్యవసా బోర్లు వద్ద ఏర్పాటు చేసిన మోటర్ వైర్లను కట్ చేసి గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లారని బాధితులు పిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఎవరో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మోటార్ వైరు చోరీకి పాల్పడినట్లు ఆయన చెప్పారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

## వైఎస్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

– వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షులు రత్నకుమార్ యాదవ్

బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త



రాష్ట్రంలోని పేద ప్రజలు అభివృద్ధి చెందాలని నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ పార్టీ బలోపేతానికి తన వంతు మరింత కృషి చేస్తానని మండల వైఎస్సార్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మేకల రత్నకుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మైదుకూరు ఎమ్మెల్యే రఘురామి రెడ్డి తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తనకు వైఎసీపీ అధ్యక్షుడిగా నియామకానికి సహాయ సహకారాలు అందించిన జడ్పీటీసి రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. వైఎస్సార్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## నిరాశ్రయులకు వస్త్రాలు వితరణ

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :



పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉన్న ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమాన్ని బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కాసుల రమణ, సతీమణి, శ్రీకృష్ణదేవరాయ నగర్ సచివాలయం అడ్మిన్ కౌసర్ జహా సందర్శించి పలువురు అనాథ వృద్ధులకు చీరెలు, పంచలతో పాటు, రుచికరమైన భోజనం, పండ్లు, తినుబండారాలను వారి చేతుల మీదుగా అంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో వివిధ కారణాలతో నిరా శ్రయులై ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమాన్ని చేరినటువంటి వృద్ధులు, విక లాంగులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. వారి కుమార్తె జన్మ దినోత్సవం పురస్కరించుకొని అనాథ వృద్ధుల మధ్య జరుపు కోవ డం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులను ప్రతి ఒక్కరూ దయా హృదయంతో ఆదుకొని వారి వంతు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. వృద్ధులను ప్రేమానురాగాలతో పలకరిస్తూ వారి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారి భానుశ్రీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్, సిబ్బంది పిడతల

## నిరుద్యోగులకు ఉపాధి కల్పన ప్రభుత్వ ధ్యేయం

### 90 కంపెనీల ప్రతినిధులతో నేడు మెగా జాబ్‌మేళా : ఎమ్మెల్యే

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం మదనపల్లె బిటి కళాశాలలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం కోసం హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైలకు చెందిన 90 కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు,పుంగనూరు నియోజకవర్గం చెందిన నిరుద్యోగ విద్యార్థులు జాబ్‌మేళాలో పాల్గొనాలని సూచించారు. ఈ జాబ్‌మేళాను 15,700మందికి ఉద్యోగ అవకాశాలుకల్పించాలని లక్ష్యంతోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 9గంటల నుంచి జాబ్‌మేళా ప్రారంభమవుతుందని 18నుంచి 35ఏళ్ళు కలిగిన వారు ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్ ఛైర్మెన్ జింకాచలపతి, కమీషనర్ ప్రమీళ, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## కుష్టుపై అవగాహన

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఉదయకిరణ్ ఆధ్వర్యంలో జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలానా కార్యక్రమం పై విద్యార్థులకు, అవగాహనా కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యధికారులు మాట్లాడుతూ కుష్ఠువ్యాధి లక్షణాలు,చర్మం పై రాగి రంగు గల మచ్చలు, చర్మము పొడిగా ఉండటం, కనుబొమ్మలపై, కనురెప్పలపై వెంట్రుకలు రాలి పోవడం, మంద మైన జిడ్డుగాల చర్మం, చెవులపై బడిపలు, చేతులనుండి వస్తువులు జారిపోవడం,చేతి వేళ్ళు, కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగ వైఖల్యం రావడం మొదలగు లక్షణాలు కలిగి ఉంటారని తెలియజేశారు. ఆరోగ్యావిస్తరణ అధికారి టి. నరసింహా రెడ్డి మాట్లాడుతూ అనుమా నిత కేసులు ఎవ్వరు వున్నా, మా ఆశా కార్య కర్తకు తెలియ చేసినట్లయితే, వారిని వెంటనే పరీక్ష చేసి, వ్యాధి నిర్ధారైన పిమ్మట, ఉచితముగా మందులు, వారికి నెలకు, రూ,500 పారితోషకము కూడా, ప్రభుత్వము ఇస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జాన్ విలియం, కుమారి, గీత, ఆశా, మల్లీశ్వరమ్మ, స్కూల్ ప్రిన్సిపల్, శ్రీరాములు, పి. డి, భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, బాలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

### వైజంక్షన్‌లో ఏర్పాట్లు పరిశీలించిన బలిజసంఘం నాయకులు

మదనపల్లె, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :



మదనపల్లెలో శ్రీ క్రిష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు స్థానిక వైజంక్షన్ నందు శుక్రవారం భూమిపూజ జరుగుతుందని బలిజ సంఘం జేఏసి నాయకులు ప్రకటించారు. గురువారం వారు వైజంక్షన్ వద్ద ఏర్పాట్లును బలిజ జేఏసి నాయకులు వైఎస్.మునిరత్నం, ప్రసాద్‌కుమార్, బివి.రమణ, కత్తిలక్ష్మన్న, కత్తిరాజు, నరేంద్ర, రామచంద్ర, బోర్‌వెల్ నాగరాజు, బోర్‌వెల్ సుధాకర్, ఆంజి నేయులు, మిద్దింటికిషోర్, ఆకుల క్రిష్ణమూర్తి, మహార్షిలు పరిశీలించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మె ల్యే నవాజ్‌బాషా, టిటిడి బోర్డు సభ్యులు అశోక్‌కుమార్‌లు విచ్చేయనున్నట్లు పేర్కొన్నారు. మద్యాహ్నం 1గంట నుంచి విగ్రహ ప్రతిష్ట, అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి బలిజ కులస్థులు హాజరై తమ సంఘీభావాన్ని తెలిపాలని పిలుపునిచ్చారు.

## జాతీయ లోక్ అదాలత్‌పై అవగాహన ర్యాలీ

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:




పట్టణ పోలీసులు గురువారం జాతీయ లోక్‌అదాలత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక అనిబిసెంట్ సర్కిల్‌లో నుంచి ప్రారంభమై బెంగుళూరు బస్టాండుకు చేరుకొంది. ఈ సందర్భంగా రెండవ, తాలూకా సిఐలు మురళీక్రిష్ణ, సత్యనారాయణలు మాట్లాడుతూ మదనపల్లె కోర్టులో ఈనెల 11న జాతీయ లోక్ అదాలత్ జరుగుతున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా సంవత్సరాల కొద్ది పరిష్కారంకాని దీర్ఘకాలిక కేసులను పరిష్కరించుకొని లబ్ది పొందాలని లోక్‌అదాలత్ తీర్చే అంతిమ తీర్పు, రాజీ మార్గమే రాచమార్గమన్నారు. ఇందులో కేసులు పరిష్కరించుకుంటే నగదు, సమయం ఆదా అవుతుందన్నారు. ముఖ్యంగా రాజీకుదిరే అన్ని నరకాల కేసులను ఇందులో పరిష్కరించుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరి ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యకు యత్నించారు. మదనపల్లె పట్టణంలోని చౌడేశ్వరీనగర్‌కు చెందిన హేమలత(21)కు పదినెలల కిందట సత్యసాయి జిల్లా తనకల్లుకు చెందిన నవీన్‌తో వివాహమైంది. ఈ సమయంలో 250 గ్రాముల బంగారు నగలు రూ.4లక్షలు కట్నకానుకలు ఇచ్చారు. కొద్దిరోజుల పాటు దంపతులు కాపురం సజావుగా సాగింది. హేమలతకు అత్తింటి వేధింపులు మొదలయ్యాయి. పుట్టింటి నుంచి అదనపు కట్నం కోసం వేదించేవారు. భర్త రెండు రోజుల క్రితం మదనపల్లెలోని ఆర్టీసి బస్టాండులో ఆమెను విడిచిపెట్టి వెళ్ళిపోవడంతో నస్థాపంకు గురై పుట్టింటిలో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించింది. బి.కొత్తకోట మండల కాండ్ల మడుగుకు చెందిన సోమశేఖర్ భార్య అరుణ్‌కుమారి కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించడంతో కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు.

## మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:



రాయలసీమలోనే పేరెన్నికగన్న అతి పెద్ద శైవక్షేత్రమైన పొలతల శ్రీమల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 18వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా ఆహ్వాన గోడ పత్రికలను (పోస్టర్లను) కమలాపురం ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అంబటి రాజగోపాల్‌రెడ్డి, అంబటి నాగమల్లారెడ్డి, పెండ్లిమర్రి ఎస్సై రాజ రాజేశ్వర్‌రెడ్డి, ఆలయ కార్య నిర్వహణాధికారి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తాం

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:



రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కార్యాచరణ రూపొందించుకొన్నట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటర్లను కలిసి గెలుపునకు కృషి చేస్తామన్నారు. గురువారం కడప ఆకులవీధి రామాలయం దగ్గర అన్నమాచార్య మండలం (కడప అసెంబ్లీ) కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బిందువులు గురించి చర్చించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం సంకల్పించి కృషి చేస్తామన్నారు. అనంతరం సరళ యాప్ గురించి చర్చించారు. మండలంలోని శక్తి కేంద్రాలతో పాటు బూతులలో బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రమోహన్, మండల ఇన్‌ఛార్జి అనంతకేశవరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్యాణ్, ఓబీసీ కార్యవర్గ సభ్యులు దస్తగిరి, జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ జీఎస్‌టీ లక్ష్మణరావు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, మహిళా సీనియర్ నాయకురాలు శ్రీలక్ష్మీ, మహిళా మోర్చా మండల అధ్యక్షులు నారాయణమ్మ పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, మదనపల్లె టిడిపి నాయకులు రాటకొండ మధుబాబు, వట్టికుండ వెంకటేష్‌లు తెలిపారు. నారా లోకేష్ పాదయాత్రలో జీడినెల్లూరులో కలసి ఆర్‌జె.వెంకటేష్ నడిచారు. ఈ పాదయాత్రలో రాజకీయాలపై చర్చించారు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న అరాచకపాలనపై చర్చించారు. ఈ మూడున్నరేళ్ళ జగన్ ప్రభుత్వంలో ప్రజలు అన్ని విధాలుగా మోసపోయకని తిరిగి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు కావాలని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిం మైనార్టీలు కోరు కుంటున్నట్లు నారా లోకేష్‌తో వారు తెలిపారు. యువగళం పాదయాత్రలో టిడిపి నాయకులతో పాటు మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ, రాజన్న పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకొన్న లక్షలాది మంది భక్తులు

మదనపల్లె, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :



జిల్లాలోనే తొలి గంగజాతరగా పేరు పొందిన సిటిఎం శ్రీ నల్లవీర గంగా భవాని జాతరను సర్పంచ్ ఆనంద పార్థసారధి అత్యంత వైభవంగా నిర్వహించి భక్తుల నుంచి మన్ననలు పొందారు. ఈనెల 5నుంచి శుక్రవారం వరకు జాతరను సిటిఎం, సిటిఎంక్రాస్, కొత్తవారిపల్లె, పోతబోలు, దుబ్బిగానిపల్లె పంచాయతీ ల్లోని భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ముఖ్యంగా రాత్రి తిరుణాల, పగలు తిరుణాల, ఎద్దుల పరుషల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ సుధాకర్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ప్రశాంత వాతావరణంలో భక్తులు లక్షలాది మంది అమ్మవారిని దర్శించు కొని సంతోషపడ్డారు. దీంతో భక్తులు, ఇతర నాయకులు అందరూ సర్పంచ్ పార్థసారధిని కొనియాడారు. బందోబస్తు ఘనంగా నిర్వహించడంతో గ్రామపెద్దలు సరేంద్రరెడ్డి, పొగాకు వీరప్రతాప్, వెలుగు చంద్ర, గ్రామస్థులు సిఐ సత్యనారాయణను అభినందించారు.

## నేడు ధ్వజస్థంభ ప్రతిష్ట

మదనపల్లె, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :



పట్టణంలోని శివనగర్‌లో వెలసిన శ్రీయోగబోగేశ్వర స్వామి ఆలయం (మడికయ్యల శివాలయం) ప్రాంగణంలో శుక్రవారం బాహ్య నంది మండలం, నూతన ద్వజస్తంభం ప్రతిష్ట నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు విశ్వేశ్వరశర్మ తెలిపారు. ఈ కార్యక్రమాలు మార్పూరి సుధాకర్‌నాయుడు, భాస్కర్‌నాయుడుల కుటుంబీకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శ్రీయోగబోగేవ్వర స్వామి ఆలయంలో ఎంతో పవిత్రంగా జరుగుతున్న ఈ విశేషపూజా కార్యక్రమా లను భక్తిశ్రద్దలతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పూజా కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వం చేసిన మంచి పనులే మా పార్టీని గెలిపిస్తాయి

రామసముద్రం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేసిన మంచిపనులే మా పార్టీకి బలం తిరిగి ప్రజలే మా పార్టీని గెలిపిస్తారు..ప్రతిపక్షాలు తీసిన గోతిలో వారే పడుతారని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా స్పష్టం చేశారు. జనార్ధనస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన గ్రామసారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలన్నీ కలసి వైసిపి గెలుపును అడ్డుకోవాలని చూస్తున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రాబోయే ఎన్నికల్లో వైసిపి గెలుపు ఖాయమన్నారు. గత ఎన్నికల్లో తాను అధిక మెజార్టీతో గెలవడానికి రామసముద్రం మండల ప్రజల సహకారం ఎంతో అందన్నారు. 2009 ఎన్నికల్లో తన అన్న షాజహాన్‌బాషాను గెలిపించారని గుర్తు చేశారు. నడింపల్లె సమీపం లోని వాలీశ్వరాలయంకు వెళ్ళడానికి రూ.7కోట్లుతో రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లె వైసిపి పరిశీలకులు అబీబ్‌వుల్లా, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ శ్రీనివాసులు, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, కన్వీనర్ భాస్కర్‌గౌడు, డాక్టర్ ప్రకాష్, ఎంపిపి కుసుమకుమారి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, జడ్పిటిసి రామచంద్రారెడ్డి, గబ్బురిబాబు, కొల్లా హరినాథ్‌రెడ్డి, ఎంపిటిసి రెడ్డప్ప, డాక్టర్ గంగాధర్, సర్పంచ్‌లు రెడ్డప్పనాయుడు, ఉదయ్‌శంకర్ హాజరయ్యారు.

## మాటలతో మోసం చేస్తున్న వైసిపి ప్రభుత్వం

### రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి హనీఫ్

కలికిరి, ఫిబ్రవరి 9 ప్రబాతవార్త :



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మాయమాటలు చెబుతూ ముస్లిం మైనార్టీలను మోసం చేస్తొందని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి హనీఫ్ విమర్శించారు. గురువారం కలికిరిలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లా డుతూ ముస్లిం మైనార్టీలకు మేలు జరిగిందంటే గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని ఆయన పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లిం మైనార్టీల కోసం దుల్హాన్‌పథకం, పండగలకు రంజాన్‌తోఫా పథకాలను అమలు చేశారన్నారు. దుల్హాన్‌పథకంలో 60వేల మంది లబ్దిదారులు నమోదు చేసుకొన్న వారికి వైసిపి ప్రభుత్వం ఎలాంటి సహాయ సహ కారాలు అందించలేదని విమర్శించారు. ముస్లిం సంక్షేమానికి, మసీదుల అభివృద్దికి తెలుగుదేశం ప్రభుత్వం కోట్లాదిరుపాయలు ఖర్చు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు వైసిపి నాయకులు, పోలీసుల సహకా రంతో ఎన్నో అడ్డంకులు చేస్తున్నారని ఇదంతా యువనేత నారాలోకేష్‌కు వస్తున్న ప్రజాధరణ ను చూసి ఓర్వలేకనే ఇలా చేస్తున్నారని అన్నారు.

## కేవి.పల్లె తహశీల్దారుగా నరసింహులు

కేవి.పల్లె, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తః



మండల తహశీల్దారుగా నరసింహులు గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్ల కలెక్టరేట్ నుంచి బదిలీపై కేవి.పల్లెకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న తహశీల్దారు బదిలీపై రాయచోటి తహశీల్దారు కార్యా లయానికి వెళ్లారు. కేవి.పల్లెలో తహశీల్దారు కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న ఎస్.మహమ్మద్ అజారు ద్దీన్ రాయచోటి కలెక్టరేట్ కార్యాలయం ఎలక్షన్ సెక్షన్‌కు డిప్యుటేషన్‌పై వెళ్లారు.

## సమాజ సేవలో రెడ్డి జేఏసి ముందుండాలి

### డిఎంఆర్ గ్లోబల్ ఫౌండేషన్ అధినేత్రి సుమతీరెడ్డి

కలికిరి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :



సమాజ సేవలో రాష్ట్ర రెడ్డిజేఏసి సంఘం ముందుండాలని తిరుపతి డిఎంఆర్ గ్లోబుల్ ఫౌండేషన్ అధినేత్రి సుమతీరెడ్డి సంఘం నాయకులకు సూచించారు. గురు వారం కలికిరిలోని ధరణిహోటల్ భవనంలో జరిగిన రెడ్డిజేఏసి కార్యవర్గ సమావేశానికి గ్లోబుల్ ఫౌండేషన్ అధినేత్రి సుమతీరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమతీరెడ్డి మాట్లాడుతూ రెడ్డిజేఏసి చేస్తున్న సేవలకు తమ ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కులమతాలకు అతీతంగా రెడ్డి జేఏసి కార్యవర్గ సంఘం సేవలు అందించాలన్నారు. మండలంలో రెడ్డి జేఏసి చేస్తున్న సేవా కార్యక్రమాలపై సుమతీరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెడ్డిజేఏసి కార్యవర్గ సభ్యులు పులి సత్యనారాయణరెడ్డి, మండల రెడ్డి జేఏసి గౌరవ అధ్యక్షులు వై.ఆదినారాయణరెడ్డి, ట్రెజరర్ శేషకుమార్‌రెడ్డి, నాయకులు ఆర్.భార్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాధి రామ్‌ప్రసాద్ రెడ్డి, సభ్యులు సుధాకర్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి

కలికిరి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



పంచాయితీలోని గ్రామాలలో మంచినీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పేర్కొన్నారు. గురువారం పంచాయతీల్లోని గ్రామాల్లో పర్యటిస్తూ మంచినీటిసమస్యలను ప్రజల నుంచి తెలుసుకొంటూ అప్పటికప్పుడు పరిష్కరించారు. పంచాయితీలోని వంకగడ్డపల్లె గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన జేజేఎం నిధులతో ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో గ్రామంలో మంచినీటిబోరు వేయించడం జరిగింది. పంచాయితీలో మాదిగపల్లె, కొత్త హరిజనవాడ, చెరువుముందర కుర్వపల్లె గ్రామాల్లో జేజేఎం నిదులతో బోర్లు వేయించి మోటార్లు అమర్చి మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. పంచాయితీలలో మోటార్లు మరమ్మత్తులకు గురైన, పైపులైన్లు మరమ్మత్తులకు గురైన వెంటనే స్పందిస్తూ గ్రామస్థులు మంచినీటికోసం ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకొంటున్నట్లు సర్పంచ్ వివరించారు. గాజుల బండ కురవపల్లెలో గురువారం రక్షిత మంచినీటి బోరుమోటారు మరమ్మత్తులకు గురికావడంతో వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించి మంచినీటి సమస్య తీర్చినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.

## భక్తుల కొంగు బంగారం తల్లి లూర్దు మాత

### - ఏలూరు జ్ఞాన కేంద్రం డైరెక్టర్ ఫాదర్ బెన్నీ

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:



భక్తుల కొంగు బంగారం తల్లి లూర్దు మాత అని విశ్వాసంతో ఏదైనా పొదవచ్చు అని ఏలూరు జ్ఞాన కేంద్రం డైరెక్టర్ ఫాదర్ బెన్నీ అన్నారు. నగరంలోని మరియాపురంలో వెలసిన లూర్దుమాత తిరునాళ్ల మహోత్స వాల్లో భాగంగా గురువారం 8వ రోజు సమిష్టి దివ్య బలి పూజను లక్కిరెడ్డిపల్లె విచారణ గురువు ఫాదర్ విజయ మోహన్‌రెడ్డి సమర్పించగా ఫాదర్ బెన్నీ ప్రధాన ప్రసంగం చేశారు. ప్రతి ఒక్కరికీ దైవ భక్తితో పాటు దైవ భీతి కూడా ఉండాలని తెలిపారు. దేవుడు నివసించేందుకు ముందసం అనే మందిరం నిర్మిం చారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడిచి ఇతరులకు ఆదర్శంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మరియాపురం గురువు ఫాదర్ కైపు చంద్ర, పాస్టర్ సెంటర్ డైరెక్టర్ బి.సతీష్, బిషప్ సెక్రటంరీ ఫాదర్ గోవింద్ భూపేష్, బిషప్ హౌస్ ఇన్‌ఛార్జి ఫాదర లూర్దు, తిరునాల కమిటీ అధ్యక్షులు వారాధి జోసెఫ్, ఉపాధ్యక్షుడు పుల్ల గుజ్జు, విజయకుమార్, కార్యదర్శి పుల్లగూర లూర్దు, సహాయ కార్యదర్శి యన్నం ఆనంద్, కోశాధికారి ఉప్పలపాటి వవిజయభాస్కర్, సభ్యులు ఎండీ అల్ఫోన్స్, నందిమండలం విజయరాజు, మామిడి రాయప్ప, పుత్తూరు శేఖర్, నాగూరు దానం, పూజ అనంతరం ఫాదర్ బెన్నీ, ఫాదర్ విజయమోహన్‌రెడ్డిలను తిరునాళ్ల కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలిక సంరక్షణ కమిటీ ఏర్పాటు

కేవి.పల్లె, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తః



జిల్లా రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం అధికారి డాక్టర్ శేషగిరిబాబు ఆధ్వర్యంలో మండలంలోని వగళ్లలోని స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో బాలిక సంరక్షణ కమిటీ ఏర్పాటు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మెడికల్ ఆఫీసర్ , ఎంఈఓ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంబంధిత పాఠశాలలో విద్యార్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులతో అవగాహన సమావేశం నిర్వహించి వారికి రక్తహీనత నివారణ, రుతుస్రావ పరి శుభ్రత, పౌష్టికాహార ప్రాముఖ్య, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్, టోల్ ఫ్రీ నెంబరు 100, 112, 181, 1098, 108, 104ల ఆవశ్యకతను గురించి వివరించారు. ప్రతి గురువారం విద్యార్థులకు ఐరన్ మందులు పంపిణీ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓ రెడ్డిబాషా, మెడికల్ ఆపీసర్ రేష్మా, ప్రిన్సిపాల్ శ్రావణి, మహమ్మద్ రఫీ, శాంత, పురుషోత్తం, సులోచన, రహీనాబేగం, సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బాపాఠశాలలు ఆదర్శంగా ఉండాలి

వీరబల్లి.ఫిబ్రవరి09 ప్రభాతవార్త



కస్తూరిబా పాఠశాలలు ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలవాలని డాక్టర్ వినయ్ బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక కస్తూరిబా గురుకుల పాఠశాలను గర్ల్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫ్ కమిటి సభ్యులు ఎంఇఓ గిరివరదయ్య, సిడిపిఓ పద్మజ కలిసి పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిశుభ్రత వంటగది, కూరగాయలు పరిశీలించారు. పాఠశాలలో విద్య, భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థునిలకు హ్యాండ్ వాష్, పర్సనల్ హైజిన్, గుడ్ టచ్, బాడ్ టచ్, అనిమియా, చైల్డ్ మ్యారేజ్, వ్యక్తిగత, పర్సనల్ పరిశుభ్రతలపై అవగాహన కల్పించి విద్యార్థినిలతో కలసి అక్కడే భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కుసుమలత, ఉపాధ్యాయినిలు, ఆసుపత్రి సిబ్బంది, జూనియర్ కళాశాల, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మదనపల్లి ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### కడప జిల్లా తొగటవీరక్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:



రోడ్డు విషయమై గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో మదనపల్లి ఎమ్మెల్యే షానవాజ్ బాషాను ప్రశ్నించిన తొగట వీర క్షత్రియ కులస్తుడు, నేత కార్మికుడు అయిన శిబ్యాల లక్ష్మీనారాయణ, అతని బంధువులపై దాడి చేసిన ఎమ్మెల్యే నవాజ్ బాషా తక్షణం బేషరతుగా క్షమాపణ చెప్పాలని వైఎస్ఆర్ కడప జిల్లా తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్యా సుధాకర్, సంఘం నాయకుడు బొమ్మిశెట్టి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శిబ్యాల లక్ష్మీనారాయణపైన జరిగిన దాడి యావత్తు తొగట వీర క్షత్రియులపై, చేనేత కార్మికులపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే తక్షణం బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సీఎం జగన్ జోక్యం చేసుకొని తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో తొగట వవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు, కమలాపురం యువజన నాయకుడు వేల్పుల సుబ్రమణ్యం, బండి కృష్ణయ్య, ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం, టేకూరి పుష్పాంగద, దొండ్ల వెంకటరమణ, కురుకూటి వెంకట సుబ్బన్న, బండారు శ్రీనివాసులు, బొలిశెట్టి వెంకట సుబ్బయ్యలు పాల్గొన్నారు.

## సచివాలయాలు సేవలకు నిలయాలు

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:



సచివాలయాల ద్వారా కడప నగర వాసులకు మెరుగైన సేవలు అందుతున్నాయని సచివాలయాల పరిపాలనా విభాగం సూపరింటెండెంట్ వి.రవిబాబు, జూనియర్ అసిస్టెంట్ సి.విష్ణు వర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సచివాలయాల నుంచి వివిధ రకాలైన ఎక్కువ సర్వీసులు ప్రజలకు అందించాలని కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ దిశా నిర్దేశం చేశారని పేర్కొన్నారు. గురువారం కడప నగరపాలక సంస్థలో వారు మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో పది మంది సెక్రటరీలు అడ్మిన్, వెల్ఫేర్, ఎద్యుకేషన్, శాని టేషన్, అమ్మెనిటీస్, హెల్త్, రెవెన్యూ, ప్లానింగ్ సెక్రటరీలతో పాటు మహిళా పోలీస్ ఉన్నట్లు చెప్పారు. 536 సర్వీసులు ఉన్నప్పటికీ ఎక్కువగా 80 రకాల సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటుగా అడంగల్, 1బి వంటి సర్వీసులు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఖాళీ స్థలాల పనులు, ఇంటి, నీటి, చెత్త పన్నుల వంటి రకరకాల పన్నుల వసూళ్లతో పాటుగా కడప నగరవాసులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు వివరించారు.

## దిశ యాప్‌పై అవగాహన సదస్సు

కడప క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు రిమ్స్ పోలీసుస్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు రిమ్స్ సీఐ కె.రామచంద్ర దిశ యాప్ గురించి వివరించి దిశ యాప్ వలన ఉపయోగాలు తెలిఏపారు. మహిళలు ఆదపలో ఉన్నప్పుడు దిశయాప్ పాశుపతాస్త్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలపై జరిగే నేరాలను ఏ విధంగా ఎదుర్కోవాలి మహిళలకు దిశ యాప్ ఏవిధంగా ఉపయోగపడుతుంది అన్న విషయాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌కు సంబంధించి డయల్ 100, 1098 లేదా 181కు సమాచారమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గృహ హింసకు గురయ్యే బాధితులు 1098కు ఫోన్ చేసి సాయం పొందవచ్చన్నారు. ఉచిత న్యాయ సహాయానికి 15100, హెల్ప్‌లైన్ నెంబరుకు కాల్ చేయవచ్చన్నారు. ఒత్తిడి, సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు మానసిక వైద్య నిపుణులతో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాల పట్ల కూడా జాగ్రత్తలు వహించాలన్నారు. కార్యక్రమంలో రిమ్స్ సీఐ నారాయణ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

### - డా.జెర్రిపోతుల పరశురాం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా.బీఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని నూతన పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద కరెన్సీలపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా.జె.పరశురాం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించగా ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 1921లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు రూపాయి విలువ పడిపోయినప్పుడు సగటు మనిషి వ్యక్తి కోణంలో నుంచి ఆర్థిక కోణాన్ని దృష్టిలో ఉంచుకొని రూపాయి దాంని సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని రాసి 1923లో హిల్టనీ యంగ్ కమిషన్, రాయల్ కమిషన్ బ్రిటీష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గుర్తించి 1935 ఏప్రిల్ 1న ఆర్బీఐ ఏర్పడింది. అంటే డా.బీఆర్ అంబేద్కర్ వాళ్ల అందుకే కరెన్సీ నోట్లపై ఆయన ఫొటో ముద్రించాలని చేస్తున్న ఉద్యమం చాలా గొప్పది. కనుకనే నేను పార్లమెంటులో కొట్లాడి బిల్లు పెట్టించే బాధ్యత నాదే అని హామీ ఇచ్చారు. పరశురాం మాట్లాడుతూ నగరంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టాన్ని తీసుకొచ్చింది, బ్యాంకులను జాతీయం చేసింది, భారత ప్రభుత్వరంగ సంస్థలలో నాలుగు సింహాల బొమ్మను పెట్టాలని చెప్పింది జాతీయ జెండాలో అశోక చక్రాన్ని పెట్టింది అంబేద్కర్. అలాంటిఆయన లేకుంటే ఆర్బీఐ లేదన్నారు. కావునా కరెన్సీ పై అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప అఖిలపక్ష నాయకులు నారాయణరెడ్డి, సీఆర్‌వీ ప్రసాద్, శ్రీనివాసులు, గుర్రప్ప, దేవా, చిన్న సుబ్బయ్య పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

కలకడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తః



అనుమతులు లేకుం డా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కలకడ ఎస్సై తిప్పేస్వామి తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కేవి.పల్లె మండలం జిల్లేళ్లమంద నివాసి రెడ్డినాయక్ కుమారుడు బాలాజీ నాయక్ జర్రిగడ్డ గ్రామం నుంచి ఇసుకను ట్రాక్టర్‌లో తీసుకువస్తుండగా బాలయ్యగారిపల్లె నల్లగుట్ట దగ్గర పోలీసులకు పట్టుబడ్డారు. ఇసుకను రవాణా చేయడానికి అను మతులు ఉన్నాయా అని ప్రశ్నించగా అనుమతులు లేవని చెప్పడంతో బాలాజీ నాయక్‌పై కేసు నమోదుచేసి ట్రాక్టర్‌ను సీజ్‌చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈతనిఖీలోహెచ్‌సీ శ్రీనివాసులు, నాగేంద్ర, మహబూబ్‌బాషా, నాగిరెడ్డిడ, తదితరలు పాల్గొన్నారు.

## జీతాల పెంపుకాదు ఎంటిఎస్ అమలు చేయాలి : ఒంటేరు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కేజీబీవీ సిబ్బందికి ప్రభుత్వం నామమాత్రపు జీతాల పెంపుతో సరిపెట్టకుండా మినిమం టైమ్ స్కేల్‌ను అమలు చేయాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండు చేశారు. ఎంటిఎస్ కు సంబంధించి ఇప్పటివరకు మూడుసార్లు జీవోలు ఇచ్చినా అమలు మాత్రం చేయలేదన్నారు. ఎంటిఎస్ కు సంబంధించి న్యాయస్థానం కూడా ఆరువారాల్లోగా అమలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చినా సిబ్బందికి ఎంపిటిసి అమలు కలలాగే మిగిలిపోయిందన్నారు. 2017 తర్వాత ఇప్పటివరకు ఒక్కసారి కూడా వేతనాలు పెరగలేదని, ఇతర శాఖల ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేస్తున్నా కేజీబీవీ సిబ్బందికి మాత్రం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తాజాగా మొన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఎంటిఎస్ ఊసే లేకుండా కేవలం 23శాతం వేతనాలు పెంచాలని మంత్రులు తీసుకున్న నిర్ణయం ఆమోగ్యయోదంగా లేదన్నారు. బాలికా విద్య అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేయకపోతే వారికి తీవ్ర అన్యాయం చేసినట్లు అవుతుందని, ఎంటీ ఎస్‌తో పాటు ఇతర శాఖల మహిళా ఉద్యోగులతో సమానంగా సెలవులు కూడా మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## తిరుమల పాదయాత్రను ప్రారంభించిన : మాజీ ఎమ్మెల్యే వరద

ప్రొద్దుటూరు అర్బన్ ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



కలియుగ దైవం వైకుంఠనాధుడు శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి భక్తులతో ప్రారంభమైన పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పట్టణంలోని స్థానిక టీటీడీ కల్యాణ మండపం నందు గురువారం ఉదయం 9 గంటలకు 450 మంది బాలాజీ భక్తులతో ఈనెల 15వ తేదీ వరకు సాగనున్న ఈ ఆధ్యాత్మిక శోభ పాదయాత్రను మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మిత్రుడైన వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో దాదాపుగా 450 మందితో కలియుగ దైవం ఆ శ్రీనివాసుని ఆశీస్సు లతో పాదయాత్ర సంకల్పించడం ఆనందదాయకమైందని తెలిపారు. యాత్రలో వారికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం, రాత్రికి భోజన సదుపా యాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ఈ యాత్రతో స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించిన వంగల నారాయణరెడ్డి కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు మహిళలు పాదయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనడం ఎంతో సంతోషదాయకం అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కొర్రపాడు రామచంద్రారెడ్డి సర్పంచ్, శ్రీనివాసులు రెడ్డి, నాగిరెడ్డి పుల్లారెడ్డి పర్లపాడు మహేశ్వర్‌రెడ్డి రసూల్‌గౌస్ , గంటావెంకటేశ్వర్లు, ఆపాల్గొన్నారు.

## విద్యార్థులు సమస్యలపై తిరుగుబాటు చేయాలి : పిడియస్‌యు

ప్రొద్దుటూరు అర్బన్ ఫిబ్రవరి 9, ప్రభాతవార్త




విద్యార్థులు యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన అధ్యయనం చేసి వారి సమస్యలపై రాజీలేని పోరాటాలుకు సమాయత్తం తిరుగుబాటు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రాజశేఖర్ పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరు పట్టణంలోని ఎన్జీవో హోంలో రెండవ రోజు పిడియస్ యు ఉమ్మడి కడప జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాలు పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు పి.వెంకటరమణ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం అమలు చేయడం విడ్డూరమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని మతోన్మాద కేంద్రాలుగా తయారు చేస్తున్నాయని మండిపడ్డారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు అయితే యూనివర్సిటీలలో విజ్ఞాన శాస్త్రాల బదులు మతోన్మాద శాస్త్రాలు, జ్యోతిష్యం, మూఢ నమ్మకాలు, ఆశాస్త్రీయ భావజాలంతో కూడుకున్న సిలబస్ వస్తుందన్నారు.ఎస్సీ ఎస్టీ, బిసి ప్రభుత్వ గృహంలో చదువుతున్న విద్యార్థులకు సన్న బియ్యం సరఫరా చేస్తామని వసతి గృహాలను మెరుగుపరుస్తామని నాడు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పి.డి. ఎస్.యు రాష్ట్ర సహాయ సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి ఓ.నాగేం ద్రబాబు, పి.డి.ఎస్.యు జిల్లా కోశాధికారి జొకిశ్వర్,పిడిఎస్ యు నాయకులు రాహుల్, పంద్రేస్, రిషి, నరేష్, సుభాషిని, కుసుమా, వైష్ణవి, జ్యోతి, ప్రశాంత్, లావణ్య, వాసంతి పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘ సమావేశం

పీలేరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తః



కలికిరి మండలం బీసీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వినోద్‌కుమార్ పాల్గొని కలికిరి మండలానికి నూతన అధ్యక్షులుగా విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా నూర్ మహమ్మద్‌లను నియమించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాకు ఈపదవులు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలియజేశారు. బీసీల కోసం చేస్తున పోరాటంలో పాల్గొని పార్లమెంటులో 50 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతున్న కష్ణయ్యకు ప్రతి ఒక్కరు మద్దతు తెలిపి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన నాయకత్వాన్ని బలపరిచేందుకు కషి చేస్తామన్నారు. సమావేశానికి అధ్యక్షులు ప్రదీప్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం అధ్యక్షులు సభ్యులతో సమావేశం

పీలేరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తః



కలికిరి ధరణిహోటల్ డీఎంఆర్ గ్లోబల్ ఫౌండేషన్ తిరుపతి అధినేత్రి సుమతిరెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు , సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారిని కలుపుకుని సమస్యలు పరిష్కారానికి, రెడ్డి సంక్షేమ సంఘం అభివద్ధికి చేపట్టాల్సిన చర్యలు గురించి దిశా నిర్దేశం చేశారు. ఫౌండేషన్ వారి చేయూత సంఘం అభివద్ధికి ఎల్లవేళలా ఉంటుందని సంఘం సమాజ అభివద్ధి సేవ చేయాలని పదేపదే నొక్కి చెప్పారు. ఈసమావేశానికి అధ్యక్షులు పులి సత్య నారాయణరెడ్డి , గౌరవాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, న్యాయవాధి రాం ప్రసాద్‌రెడ్డి, ప్రతాప్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే డా॥ సుధ జన్మదిన వేడుకలు

### పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు



ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వైసీపీ నాయకులు

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :**

బద్వేలు నియోజకవర్గ శాసన సభ్యురాలు డా॥ దాసరి సుధ జన్మదిన సందర్భంగా గురువారం పట్టణంలో వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపాలిటీ సచివాలయాల కన్వీనర్ ఈగ యద్దారెడ్డి స్వగృహం వద్ద ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏపీ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి, బంగారు శీనయ్య, పంగా చెన్నకృష్ణారెడ్డి, బీసి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, జీఎస్ గోల్డ్ ప్యాలెస్ యజమాని గానుగపెంట రమేష్ బాబులు మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రతి గడప వద్దకు చేరేలా ఎంతగానో కృషి చేసిన ఎమ్మెల్యే డా॥ సుధ సేవలు అభినందనీయం అని, ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి చెన్నయ్య, దుద్దుకూరు సత్యనారాయణ, రెడ్డెయ్య, కౌన్సిలర్ పద్మావతి, తిరుపతిరెడ్డి, వీరనారాయణ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, భాస్కర్ నాయుడు, ఎస్సీ సెల్ నారాయణ, చెన్నయ్య, గొడుగునూరు ప్రతాప్, పెద్ద హసాన్, రామచంద్రరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

**సీమాంక్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు వితరణ**



పట్టణంలోని సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు గురువారం బద్వేలు ఎమ్మెల్యే డా॥ సుధ జన్మదిన సందర్భంగా సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చింతలచెరువు నారాయణ, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవిల ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీమాంక్ హాస్పిటల్ సూపరింటెండెంట్ రాంప్రసాద్, డా॥ సరస్వతితో పాటు పలువురు వైద్యులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లుతో పాటు, మాల మహాసేన సభ్యులు వనం నరసింహులు, పెద్దన్న, పిచ్చయ్య, మునెయ్య, రమణ, రమణయ్య, చెన్నయ్యతో పాటు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



**దువ్వూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఎదమడక గ్రామంలో కేసీ కాలువలో బుధవారం మంచినీరు తాగేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయిన పల్లెం బాలకృష్ణ(38) అనే వ్యక్తి మృతదేహం ఐ.బయ నపల్లె సమీపంలో కేసీ కాలువలో గురువారం లభ్యమైంది. వివరాల్లోకి వెళ్తే బాలకృష్ణ కాలువలో పడి గల్లంతు కాగా ఆ రోజు వెతికారు. చీకటి పడ డంతో గాలింపు ఆపివేశారు. వెంటనే కేసీ కాలువ అధికారులతో చర్చించి నీటి మట్టం తగ్గించి గురువారం గాలింపు చర్యలు చేపట్టారు. ఐ.బయ నపల్లె గ్రామం సమీపంలో మృతదేమం లభించింది. మృతుని కుమారుడు కార్తీక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు సాయిశ్రీనివాస్



**చిట్వేలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెను వెంటనే పరిష్కరించాలని ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు సాయిశ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం నందు ఉపాధ్యాయులు ఎదుర్కొన్నటువంటి సమస్యలు, అధిక పనిభారం, యాప్‌లు ఈ అంశాల పైన చర్చించారు. తాను మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికి ప్రతినెలా జీతాలు ఒకటో తేదీన తమ బ్యాంకుల ఖాతాల్లో వేయాలని అలాగే బకాయిపడిన డిఎలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్‌సి అరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని సాయిశ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు సుబ్రమణ్యంరాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఆదినారాయణరెడ్డి, హరనాథ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆదిశేషారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, భాస్కర్ రావు, మండల ఎస్టియు నాయకులు యుగంధర్, దుర్గరాజు, రాజశేఖర్, ఎబిఎన్ ప్రసాద్, చంద్రయ్య, అమ్ములు, నీలిమ, కరుణమ్మ, గాయత్రి, గోపి, విశ్వనాధ్ తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తీసుకున్న అప్పు ఇవ్వరు.. అడిగితే అక్రమ కేసులు బనాయిస్తామంటున్న మహిళలు

### కోడూరు పోలీసుస్టేషన్‌లోకి వస్తే పాత కేసే అంటున్న సిఐ కార్యాలయ ఉద్యోగి

**రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలోని ఉంగరాలనగర్ వీధిలో గత 2016 సంవత్సరం నందు కొంతమంది వెంకటచెంచమ్మ అలియాస్ శశికళ, విజయ, తులశమ్మ, దేవి అనే మహిళలు ఉంగరాలనగర్‌లో బాడుగకు ఇంటిలో ఉంటూ సన్నిహితంగా ఉంటూ తమ కుమారుడు మధును లొంగదీసుకొని తమవద్ద, తమ కుమారుడి వద్ద దాదాపు 15 లక్షల నగదు, కొంత బంగారును స్వాధీనపరుచుకొని అడిగితే తనను, తన కుమారుడిని అంతం చేస్తామని గుర్రప్పపాలెంకు చెందిన మహిళలు కన్నెగుంటకు చెందిన ఎస్టి మహిళ వెంకట చెంచమ్మలు బెదిరిస్తున్నారని, పట్టణానికి చెందిన నారు లక్ష్మీదేవి, గుండాల జయమ్మలు గురువారం మధ్యాహ్నం విలేకరుల వద్ద వాపోయారు. ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాల నుండి తన కుమారుడిని శశికళ లొంగదీసుకొని వారివద్ద ఉన్న బంగారును, నగదును పూర్తిస్థాయిలో కాజేసి అదీకాక తనవద్ద ఉన్న నగదును మొత్తం తీసేసుకుని కోడూరు నుండి స్వగ్రామానికి వెళ్ళి తమకు తీసుకున్న నగదును ఇవ్వమని అడిగితే అక్రమ కేసులు బనాయించి మీ కుమారుడిని హత్య చేసి ఆనవాళ్లు లేకుండా చేస్తామని ఆ మహిళలు హెచ్చరించారని నారు లక్ష్మి కన్నీరుమున్నీరుగా విలపించింది. 2016 నుండి నానా కష్టాలు పడి జీవనం చేసుకొంటున్న సందర్భంలో ఎదురుగా నివాసం ఉంటూ బెదిరించడంతో ఎట్టకేలకు జిల్లా ఎస్పికి వినతిపత్రాన్ని అందజేయగా దీనిపై జిల్లా ఎస్పి రైల్వేకోడూరు సిఐకి ఫిర్యాదు చేయగా ఆ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న అనిల్ అనే వ్యక్తి తమను కార్యాలయానికి రాకుండానే పాత కేసు, వెళ్లిపో అంటూ తమను నానాదుర్భాషలాడారని, న్యాయం చేయబోతున్న సిఐని కూడ తప్పుదోవ నడిపించి తమను స్టేషన్ నుండి గెంటివేశారని వారు ఆవేదన చెందారు. తమవద్దే నగదు తీసుకొని ఎగరగొట్టిన మహిళలతో చిరునవ్వులు చిందిస్తూ వారితో అక్రమ సంబంధం పెట్టుకొని బాధిత మహిళకు నేనుండగా మీకు భయం లేదని భరోసా ఇచ్చాడని అనిల్ వల్ల మాకు ప్రాణహాని ఉందని బాధిత మహిళలు ఆరోపించారు. రైల్వేకోడూరు పట్టణంలో న్యాయం కోసం సిఐ కార్యాలయానికి వస్తే లంచం ఇస్తే వారికే న్యాయం చేస్తానని బాధితులను హెచ్చరిస్తున్నారని, దీనిపై జిల్లా ఎస్పి న్యాయం చేసి ఆదుకోకుంటే ఆత్మహత్యే శరణ్యమని వారు ఆవేదన చెందారు. లోక్‌అదాలత్ ద్వారా తమకు న్యాయం చేయాలని, కోర్టుకు ఎక్కితే మహిళలు తమకు నగదు లక్ష రూపాయల వరకు వచ్చిందని, అయితే ఎప్పుడైతే సిఐ కార్యాలయంలో పని చేస్తున్న అనిల్ అనేవ్యక్తి వారికి మద్ధతు తెలపడంతో తమను హత్య చేస్తామని హెచ్చరించినట్లు వారు ఆవేదన చెందారు. చివరగా విలేకరుల ముందు మాట్లాడుతూ తమకు ఎస్పి న్యాయం చేస్తారని, తమకు ఏదైనా ప్రాణహాని జరిగితే పైన తెలిపిన గిరిజన మహిళలే కారణమని వారు మొరపెట్టుకొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళండి

### - ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి



**బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రెడ్ల కళ్యాణ మండపంలో వైకాపా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వాలంటీర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ జగనన్న గృహ సారథులు ఈ నెల 11వ తేదీ నుండి గడప గడపకూ పర్యటిస్తారని, ప్రభుత్వ పథకాలు పనితీరుపై లబ్ధిదారులతో చర్చిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం నిర్వహించి, గృహ సారథులకు అవగాహన కల్పించారు. ఒక్కో గ్రామ వాలంటీరుకు ఇద్దరు గృహ సారథులను నియమించామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతి ఇంటికి వెళ్ళినపుడు కుటుంబ యజమాని, సభ్యుల అనుమతి మేరకు అభిప్రాయాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే నరసన్నపల్లె ఎస్సీ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి రామగోవింద రెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు ఎంప్లాయీస్ ఫెడరేషన్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి.

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :**

పట్టణంలోని ఎన్జీవో కాలనీలోని నూతన మున్సిపల్ భవనంలో గురువారం గ్రామ, వార్డు ఎంప్లాయీస్ ఫెడరేషన్ యూనియన్ క్యాలెండర్‌ను సచివాలయ ఎడ్యుకేషనల్ సెక్రటరి చిరంజీవితో పాటు పలువురి ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, మేనేజర్ మునికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు ఎంప్లాయీస్ ఫెడరేషన్ సభ్యులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణంలో లక్ష్యాలు సాధించాలి



**దువ్వూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

మండల పరిధిలో జగనన్న కాలనీలలోనూ, గ్రామాల్లో నిర్మిసున్న పక్కా గృహాల నిర్మాణాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని లేనిచో చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి అడా వైస్‌ఛైర్మన్ ఓబులేసు నందన్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులు, గృహ నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. గ్రామ పంచాయతీలు, సచివాలయాల వారీగాను ఇళ్ల నిర్మాణం పురోగతి ఉందా.. లేదా..! లేకపోతే ఎందుకు గృహాలు నిర్మించుకోలేదు అనే విషయాలపై పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో చర్చించారు. గుడిపాడు, చింతకుంట, ఎడమడక, దువ్వూరులో జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. అలాగే పలు చోట్ల గ్రామ సచివాలయాల నిర్మానాలు పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దారు రమాకుమారి, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గర్భవతులు పౌష్టికహారం తీసుకోవాలి



**దువ్వూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

గర్భవతులు రక్తహీనత రాకుండా సమతుల్య ఆహారం, పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎస్. ఖాదర్‌వల్లీ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో గర్భవతులకు జరుగుతున్న వైద్య పరీక్షలు పరిశీలించి వాటి రిపోర్టులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు విశ్రాంతి ఎక్కువగా తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చూసుకోవాలన్నారు. పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, కనురెప్పల మూత, తిమ్మిర్లు వంటి లక్షణాలుంటే స్థానిక పీహెచ్‌సీకి వెళ్లి చికిత్స చేయించుకోవాలన్నారు. 72 మంది గర్భవతులకు దువ్వూరు వైద్యాధికారులు డా.సమీరా, సురేష్‌బాబులు వైద్య పరీక్షలు చేసి సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది విజయకుమారి, శివరామయ్య, మునిస్వామి, మేరీ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు మోసం చేస్తున్న జగన్ ప్రభుత్వం

### టిడిపి ఇన్‌చార్జి ప్రవీన్‌కుమార్‌రెడ్డి

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని అన్ని వర్గాలను జగన్ ప్రభుత్వం మోసం చేస్తోం దని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి ప్రభుత్వ అవినీతి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించడానికే ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్నామని టిడిపి ఇంచార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక సార్వకట్టవీధి లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అన్యాయా నికి, అక్ర మాలకు గురవుతుంటే చూసి తట్టుకోలేకనే లోకేశ్ 400ల రోజులు 4వేల కిలో మీటర్ల పాదయాత్ర చేయాలన్న సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. కార్య క్రమంలో పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తి యార్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, ప్రొద్దు టూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల రెడ్డి, మాజీమార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, టీఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్, రాజుపాలెం మండలం కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, పల్లా అంజిబాబు, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, వెలవలి పద్మనాభరెడ్డి, మేరువమూర్తి, కడప పార్లమెంటు అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, లీగల్ సెల్ జిల్లా సెక్రెటరీ వినోద్‌కుమార్, ప్రొద్దుటూరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రొద్దుటూరు రూరల్ మండలం ఉపాధ్యక్షుడు షరీఫ్‌కవి, శ్రీనివాసులు, 9వ వార్డు కరీముల్లా, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆయిల్‌మిల్ ఖాజా



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త**

మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ ఖాజామహుద్దీన్ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ 12 వార్డ్ అనే కార్యక్రమం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మజీద్ వెనుక ప క్క నివసిస్తున్న జిల్లాని భార్య అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయిల్ మిల్ ఖాజా తప్పకుండా ఆర్థిక సహాయం చేస్తానన్న మాటను నిలుపుకుంటూ గురువారం ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ఆమె మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ 19వ వార్డు కౌన్సిలర్ షేక్ మునీర్ అబ్దుల్ రసూల్ గైబుసా ఖదీర్ ఇద్రిస్ తదితరులు పాల్గొన్నారు.

## మేడా విజయశేఖర్‌రెడ్డి ఆలయానికి లక్ష విరాళం



మేడా బాబుకు ఆహ్వానపత్రిక ఇస్తున్న గ్రామస్థులు

**నందలూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

నందలూరు మండలం టంగుటూరు గ్రామంలో ఉన్న శ్రీకామాక్షమ్మ సమేత కైలాసనాదేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయ ధర్మకర్త గుజ్జల ఈశ్వరయ్య, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో జరిగే మహాశివరాత్రికి రాజంపేట యువ నాయకుడు మేడా విజయశేఖర్‌రెడ్డికి ఆహ్వానం అందించారు. ఈ మేరకు మేడా విజయశేఖర్‌రెడ్డి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తనవంతుగా లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ ధర్మకర్తకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కెఎస్‌ఆర్‌ఎంలో ప్రొలిఫిక్ 2023 ప్రాజెక్ట్ ఎక్స్‌పో

**కడప ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**



కడప నగర శివారులోని కెఎస్‌ఆర్‌ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఐయుసిఈఈ స్టూడెంట్స్ చాప్టర్ ,కళాశాల ఈసీఈ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రొలిఫిక్ 2023 ప్రాజెక్టు ఎక్స్ పో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా బీటెక్ చివరి సంవత్సరం (ఈసీఈ) విద్యార్థిని విద్యార్థులు ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి మాట్లాడుతూ ఈ రకమైన ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులకు రోజువారి సమస్యలపై అవగాహన సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, వారి వినూత్న ఆలోచనకు ఎంతో దోహదపడుతుందని, ప్రస్తుత 21వ శతాబ్దం వినూత్న ఆలోచనలు కలిగిన మేధావులకు మంచి తరునమని అనీ, తద్వారా సమాజంలో ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలను అర్థం చేసుకోవడానికి, దేశాభివృద్ధికి, దోహదపడుతుందని, విశ్లేషించడానికి, సమస్యను బాగా అర్థం చేసుకోవడానికి, పరిశోధనలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలుపుతూ విద్యార్థులకు విశ్లేషణాత్మకంగా తయారు కావాలని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ఎక్స్ పోనీ ప్రదర్శించిన విద్యార్థినీ,విద్యార్థులను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, ఈసీఈ విభాగాధిపతులు డాక్టర్ జి. హేమలత, వివిధ విభాగాల అధిపతులు, డీన్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ సహాచార్యులు శ్రీ ఆర్. వి.శ్రీహరి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి



**వేంపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

క్రికెట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని వేంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విజయకుమారి పేర్కొన్నారు. గురువారం ఆ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి నేతి కమల్‌నయన్ అండర్17 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈనెల 19 నుండి 23వరకు మచిలీపట్నంలో అంతరజిల్లాల క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో పాల్గొని మంచి ఆటతీరును కనపరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని హెచ్‌ఎం సూచించారు. ఈ సందర్భంగా ఎంపికైన నేతి కమల్‌నాయన్‌ను హెచ్‌ఎంతో పాటు పీఈటీ ఫ్రాన్సిస్, కమిటి ఛైర్మన్ గురుప్రసాద్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం వెంకటేశం శెట్టి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్ష కేంద్రాల తనిఖీ



**వేంపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

జిల్లా వ్యాప్తంగా ఈనెల 7న ప్రారంభమైన ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్ష కేంద్రాలను రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి రాష్ట్ర అసెస్‌మెంట్ సెల్ సభ్యుడు గంగరాజు గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా వేంపల్లె మండలం తాళ్లపల్లె హైస్కూల్‌లోని పరీక్ష కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్‌రూమ్ బేస్డ్ అసెస్‌మెంటు పరీక్ష నిర్వహించారు. సంబంధీకులకు సూచనలు చేశాఉ. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐపి మానిటరింగ్ ఆఫీసర్ చెరుకూరు శ్రీనివాస్, హెచ్‌ఎం దస్తగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ మెగాలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి : ఎస్ఐ కొండారెడ్డి



**రామాపురం.ఫిబ్రవరి09 ప్రభాతవార్త**

జాతీయమెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా ఎస్పి హర్షవర్ధన్‌రాజు ఆదేశాలమేరకు మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వతేదీన జరగబోయే కార్యక్రమంలో కేసుల్లో ఉన్న ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి వీలైనంత వరకు కేసులను డిస్పోసల్ చేయాలని ఉద్దేశ్యంతో ఈ మెగా లోక్ అదాతల్ కార్యక్రమాన్ని ఏర్పాట చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

## ఖాజీపేటలో వరుస దొంగతనాలు

**ఖాజీపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

ఖాజీపేట మండలంలో గత నెల రోజుల నుంచి జోరుగా దొంగతనాలు ఒకరిని పట్టుకునే లోపే మరొక దొంగతనంతో ఆటు అధికారులను ఇటు ప్రజలను బెంబేలెత్తిస్తున్న దొంగల ముఠా గత రాత్రి ఖాజీపేట మండలం కుమ్మర కొట్టాలులో బైసాని వాసుదేవరెడ్డి కుటుంబం పెళ్లికి వెళ్లగా వారి ఇంట్లో సుమారు పది తులాల బంగారు 80 వేల రూపాయల డబ్బులు దొంగలు దోచుకెళ్లినట్టు తెలుస్తుంది. రాబోయే 20 రోజుల్లో వారి ఇంట్లో పెళ్లి జరుగుతున్న సందర్భమున పెళ్లి కోసం ఈ మధ్యకాలంలో వడ్లు అమ్మి వచ్చిన డబ్బుతో సహ పెళ్లి కోసం కొన్న బంగారాన్ని దోచుకెళ్లిన దుండగులు సంఘటన స్థలాన్ని పరిశీలించిన మైదుకూరు రూరల్ సీఐ

## కరెంటు వైర్ల సమస్యలను పరిష్కరించిన ట్రాన్స్‌కో ఏఇ

### ప్రభాతవార్తకు స్పందన



మరమ్మత్తులు చేస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది

**వీరబల్లి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త**

మండలంలో తాటికుంట పల్లె పంచాయతీలో కొత్తపల్లి గ్రామ సమీపంలో కరెంటు వైర్లు మనుషులకు అందే ఎత్తులో వ్రేలాడుతున్నాయి. ఈ సంఘటనపై ప్రభాతవార్తలో యమపాశాలు ఈ కరెంటు తీగలు అనే శీర్షిక వెలువడింది. ఇది గమనించిన వీరబల్లి ట్రాన్స్ కో అధికారి, సిబ్బంది స్పందించి మరమ్మత్తులు చేపట్టినట్లు ట్రాన్స్‌కో ఎఇ శ్యామ్ తెలిపారు. ఈ నెల ఆఖరి వరకు బిల్లులు వసూలు కార్య క్రమంలో ఉండటంతో సరైన సమయం లేకపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## 1వ తేదీనే జీతాలు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**పుల్లంపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

ప్రతినెల 1వ తేదీనే జీతాలు ఇవ్వాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిశ్రీనివాస్ ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు. పుల్లంపేట మండలంలో ఎపి మోడల్ స్కూల్, కెజిబి స్కూల్, ఎస్‌బివిడిసభ హైస్కూల్, సంస్కృత పాఠశాలల్లో ఆయన సందర్శించి అక్కడ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేదీనే జీతాలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను మంజూరు చేయాలని, పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలని, ఎయిడెడ్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, ఎపి మోడల్ స్కూల్‌కు, కెజిబి స్కూల్‌కు ఎంటిఎస్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు సుబ్రమణ్యంరాజు, రాష్ట్ర అధనపు కార్యదర్శి ఆదినారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు ఆదిశేషారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బుదారపు నరేంద్రనాథ్, మండల అధ్యక్షుడు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాలు



**గాలివీడు.ఫిబ్రవరి09 ప్రభాతవార్త**

మండలంలోని గోరాన్‌చెరువు గ్రామం ఆవులశెట్టివారిపల్లిలో వెలసిన చౌడేశ్వరిదేవి అమ్మవారి ఊరేగింపు ఉత్సవాలు కోలాటములు, నృత్యప్రదర్శనలతో ఘనంగా ముగిసింది. గురువారం ఆలయం నుంచి చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాలను ఆలయ పూజారి, ఆలయ కమిటి సభ్యులు గ్రామస్తులు తీసుకుని ఊరేగింపుగా రంగులు చల్లుకుంటూ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో భక్తులు రంగులు చల్లుకుంటూ ఉత్సవాలులో పాల్గొన్నారు. అనంతరం గండి మడుగులో అమ్మవారి విగ్రహానికి చక్రస్నానం చేయించి ఆలయంలోకి చేర్చారు. దీంతో చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## సర్వే ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్



**రాయచోటి.ఫిబ్రవరి09 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం డైరీని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సర్వేయర్‌లందరూ సర్వే పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, ఆర్డీవో రంగస్వామి, సర్వేయర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్టాండింగ్ కమిటి కౌన్సిల్‌గా న్యాయవాది తాహీర్ నియామకం



**రాయచోటి అర్బన్.ఫిబ్రవరి09 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా, రాయచోటి మున్సిపాలిటి స్టాండింగ్ కమిటి కౌన్సిల్‌గా న్యాయవాది యస్.మహమ్మద్ తాహీర్ ను నియమించినట్లు రాయచోటి మున్సిపల్ కమీషనర్ రాంబాబు ఆదేశాలు జారీ చేశారు. రాయచోటి మున్సిపల్ స్టాండింగ్ కమిటి కౌన్సిల్‌గా 18.12.2025 వరకు 3 సంవత్సరాలు పాటు ఈ హోదాలో కొనసాగనున్నట్లు కమీషనర్ తెలిపారు. ఇంతకు ముందు ప్రభాకర్‌రెడ్డి ఈ హోదాలో కొనసాగారని, ఈయన పదవీకాలం ముగియడంతో మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మహమ్మద్ తాహీర్‌ను ఎంపిక చేయుటకు తీర్మానించారని కమీషనర్ తెలిపారు. తనపై మున్సిపల్ శాఖ వారు నమ్మకముంచి మున్సిపల్ స్టాండింగ్ కమిటి కౌన్సిల్‌గా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని, దీంతో తన బాధ్యత మరింత పెరిగిందని అడ్వకేట్ మహమ్మద్ తాహీర్ మీడియాతో తెలిపారు.

## కమ్యూనికేషన్ స్కిల్స్ ఉద్యోగ అన్వేషణలో కీలకం

### ట్రైనర్ డా.పి.కృష్ణతేజ



**రాయచోటి.ఫిబ్రవరి09 ప్రభాతవార్త**

ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ ఉద్యోగ అన్వేషనలో కీలకమని ముఖ్య రిసోర్స్ పర్సన్ కార్పోరేట్ ట్రైనర్ డా.పి.క్రిష్ణతేజ అన్నారు. రాయచోటి పట్టణం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఇంజనీరింగ్ విద్యార్తిని విద్యార్థులు కోసం ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ కమ్యూనికేషన్, ప్రెజెంటేషన్ స్కిల్స్ అంశాల ప్రాముఖ్యత, ఆవశ్యకత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్‌పర్సన్‌గా కార్పోరేట్ ట్రైనర్ డా.పి.కృష్ణతేజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని, భావవ్యక్తీకరణ నైపుణ్య అభివృద్ధితో విషయాన్ని ఎదుటివారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడం, ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్థమెటిక్, రీజనింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను కళాశాలలోని డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని ఆద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని, అంకితాభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి. బాలాజి, వివిధ విభాగాల అధిపతులు, అద్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను వినియోగించుకోండి : న్యాయమూర్తి కె.లత

**నందలూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

నందలూరు మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్, జూనియర్ న్యాయమూర్తి కె.లత ఆధ్వర్యంలో ఈనెల 11న జరిగే లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పిస్తూ కోర్టు ఆవరణం నుండి బస్టాండు కూడలి వరకు సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్‌అదాలత్ కేసులు రాజీ చేసుకొనేందుకు సత్వర పరిష్కారం లభిస్తుందని, రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులను పరిష్కరించుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు డి.నరసింహులు, పోలీసులు, లాయర్లు, కోర్టు సిబ్బంది, సిఎల్‌విలు, కక్ష్యదారులు తదితరులు పాల్గొన్నారు.